అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తా

గోషామహల్ బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్

అబిడ్స్, నవంబర్ 21 : గోషామహల్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలోకి దిగిన తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి పాటు పడ్తానని నందకిశోర్ వ్యాస్ పేర్కొన్నారు. జాంబాగ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో డివిజన్ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి ఆర్.చలపతి రావు, పార్టీ నాయకులు ఎం. ఆనంద్‌కుమార్ గౌడ్‌తో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎస్. ధన్‌రాజ్, యాదగిరి, వినోద్ యాదవ్, అశోక్ ముదిరాజ్ పాల్గొన్నారు.

జాంబాగ్ డివిజన్ బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయం ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న నందకిశోర్ వ్యాస్, ఎన్నికల ఇన్‌చార్జ్‌లు చలపతిరావు, ఆశీష్‌కుమార్ యాదవ్, నాయకులు ఆనంద్‌కుమార్ గౌడ్, ధన్‌రాజ్

నందకిశోర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి..

గోషామహల్ అసెంబ్లీ ఎన్నిక ఫలితంపై యావత్ భారత ప్రజలు ఆతృతగా ఉన్నారని రాష్ట్ర బీఆర్ఎస్ కార్మిక విభాగం ఈఎస్ఐ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.చలపతిరావు, గోషామహల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఆశీష్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం జాంబాగ్ పరిధిలోని హిందీనగర్, తోప్ ఖాన, బాలయ్యబాడ, పోలీస్ క్వార్టర్స్ ప్రాంతాల్లో వారు ఇంటింటా పర్యటించి సీఎం కేసీఆర్ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్‌ను గెలుపించాలని విజ్ఞప్తి చేశారు. కర పత్రాలను పంపిణీ చేసి పార్టీ అభ్యర్థి వ్యాస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బస్తీల్లో పాదయాత్రకు వెళితే ప్రజలు విశేష స్పందన కనబరుస్తున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆర్‌వీ మహేందర్ కుమార్, ఆనంద్‌కుమార్ గౌడ్, ఎస్. ధన్‌రాజ్, పి అనిత, వినోద్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, ముఖేశ్ ముదిరాజ్, నరేందర్‌యాదవ్, శేఖర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారానికి అపూర్వ ఆదరణ

గోషామహల్ నియోజకవర్గంలో ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోందని అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ పేర్కొన్నారు. మంగళవారం గోషామహల్‌లో ఏర్పాటు చేసిన జాంబాగ్ డివిజన్ బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని ఆయన ఎన్నికల ఇన్‌చార్జిలు చలపతి రావు, ఆశీష్‌కుమార్ యాదవ్, పార్టీ నాయకులు ఆనంద్ కుమార్ గౌడ్, ధన్‌రాజ్ , పలువురు నాయకులతో కలిసి ప్రారంభించారు. గోషామహల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రజలు బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఎన్నికల ఇన్‌చార్జ్‌లు చలపతిరావు, ఆశీష్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ..బీఆర్ఎస్ గెలుపునకు ముఖ్య మంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు దోహద పడ్తాయన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఆనంద్‌కుమార్ గౌడ్, ధన్‌రాజ్ మాట్లాడుతూ ..ఇంటింటా తిరిగి ప్రచారం చేపట్టి బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ విజయానికి పాటు పడుతామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయి, జై శంకర్, ముఖేశ్ ముదిరాజ్, శేఖర్ పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర బీఆర్ఎస్ కార్మిక విభాగం ఈఎస్ఐ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చలపతిరావు, గోషామహల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఆశీష్‌కుమార్ యాదవ్



జాంబాగ్ డివిజన్‌లో పాదయాత్ర చేసి ప్రచారం చేస్తున్న గోషామహల్ బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్

కార్వాన్ ప్రజలు బీజేపీకి స్వాగతం పలుకుతున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి ఠాగూర్ అమర్‌సింగ్ అన్నారు. భీంనగర్, కురుమ బస్తీ, ఇంద్రా నగర్ ప్రాంతాల్లో ఓటు వేసి గెలుపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సతీశ్ బిడ్ల, లక్ష్మీనారాయణ, రాజ్ పాల్, మనీష్ జైన్ పాల్గొన్నారు. - జియాగూడ, నవంబర్ 21

బేగంబజార్ డివిజన్ పరిధిలోని గౌలి గూడ గురుద్వారా ప్రాంతంలో గోషామహల్ కాంగ్రెస్ అభ్యర్థి మొగిలి సునీత ప్రచారం నిర్వహించారు. మంగళవారం ఆమె పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటు వేయాలని అభ్యర్థించారు.

- సుల్తాన్‌బజార్, నవంబర్ 21

23న షిరిడి సాయిబాబా - సత్యసాయి జయంతి వేడుకలు

సీల్‌వెల్ కార్పొరేషన్, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో 23న షిర్డీసాయిబాబా, సత్యసాయి జయంతి వేడుకలు నిర్వహించనున్నారు. సీల్‌వెల్ సినీ సుస్వరాలు – 44 రవీంద్రభారతిలో ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహిస్తున్నామని సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండీ బండారు సుబ్బారావు, వాసవీ గ్రూప్ వైర్మన్ వై.విజయ్‌కుమార్ తెలిపారు. గాయని ఆమని బృందంచే సాయి భజన్స్ – భక్తి సంగీత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్త విచ్చేయనున్నారని, పొత్తూరి రంగారావుకు కల్చరల్ ఐకాన్ పురస్కార ప్రదానం చేయనున్నామని తెలిపారు. - రవీంద్రభారతి, నవంబర్ 21

గోషామహల్ నియోజవర్గంలోని పలు ప్రాంతాల్లో బీజేపీ అభ్యర్థి టి.రాజాసింగ్ ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. జోషివాడి, ఆర్య సమాజ్, లక్ష్మీనారాయణ బాగ్, హనుమాన్ బాడ, చాక్నావాడి, గ్యాన్ బాగ్ కాలనీ, రజాక్‌పురా ప్రాంతాల్లో పార్టీ నాయకులతో కలిసి ప్రచారం చేపట్టారు. తనను మరోసారి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గోషామహల్ కార్పొరేటర్ లాల్ సింగ్, నాయకులు డి.గోపాల్‌జీ, చీలం పల్లి సురేశ్, ముజకరి మధుసూదన్ పాల్గొన్నారు. - అబిడ్స్, నవంబర్ 21

ప్రచారానికి విశేష స్పందన

నాంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సీహెచ్ ఆనంద్‌కుమార్ గౌడ్ రాత్రి పగలు తేడా లేకుండా ప్రచారం చేస్తున్నారు. మంగళవారం ఇంటింటికి వెళ్లి అభివృద్ధికే ఓటు వేయాలని ఓటర్లను కోరారు. బస్తీ ప్రజలు అభ్యర్థిని ఘన స్వాగతం పలుకడంతో పాటు సన్మానించి అభినందిస్తున్నారు. నాంపల్లిలో బీఆర్ఎస్ జెండా ఎగుర వేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కో – ఆర్డినేటర్ ప్రదీప్ అగర్వాల్, సీనియర్ నాయకులు సి.సంజయ్ పాల్గొన్నారు. - సుల్తాన్‌బజార్, నవంబర్ 21

అన్యాయం జరుగకుండా చూస్తా..

ముజీబ్‌హుస్సేనీకి వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ సంస్థ యూనిట్ అధ్యక్షుడు హనుమాన్, రాణి

సుల్తాన్‌బజార్,నవంబర్ 21 : ఉద్యోగులకు అన్యాయం జరుగకుండా చూస్తానని టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ అన్నారు. మంగళవారం నాంపల్లిలోని జిల్లా శాఖ కార్యాలయంలో రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో జీవో నం.317 అమలుపై ఆందోళన చెందిన గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు ఆయనను కలిసి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఆయాచితం శ్రీధర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఎన్నికల కోడ్ ఉన్నందున బదిలీలు చేపట్టరాదని, ప్రభుత్వం ఏర్పాటు అనంతరం ఉద్యోగులతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా శాఖ కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, కోశాధికారి జక్కుల బాలరాజ్, శ్రీధర్, రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ సంస్థ యూనిట్ అధ్యక్షుడు కేసరి హనుమాన్, రాణి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న జానపదుల మణిహారం

తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక, స్వప్నానంద ఆర్ట్స్ ఆధ్వర్యంలో తెలంగాణ జానపదులు మణిహారం కార్యక్రమం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో నిర్వహించారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ ఏబీసీ ఫౌండర్ లయన్ కె.వి. రమణారావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరి కృష్ణ, భారత్ ఆర్ట్స్ అకాడమీ ఏబీసీ ఫౌండేషన్ చైర్మన్ లయన్ కె.వి.రమణా రావు, నాట్యగురువు శ్రీకాంత్‌గౌడ్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి నాట్య గురువు శ్రీకాంత్‌గౌడ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞశర్మ, బాలకృష్ణ గురుస్వామి, బి.చక్రపాణి, ఊర్వశి, రాఘవ చారి,వినయ్ పట్రాల్ పాల్గొన్నారు. - రవీంద్రభారతి, నవంబర్ 21

నేడు డయల్ యువర్ ఆర్ఎం

సుల్తాన్‌బజార్,నవంబర్ 21: దూర ప్రాంతాలకు సంబంధించిన సలహాలు కోసం బుధవారం డయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమా న్ని నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి రీజియన్ రీజనల్ మేనేజర్ శ్రీధర్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. టీఎస్ఆర్టీసీ రంగారెడ్డి రీజియన్ పరిధిలోని ఎంజీబీఎస్, జేబీఎస్, దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్‌ల నుంచి బయలుదేరే జిల్లా సర్వీసులతో పాటు హైదరాబాద్–1,హైదరాబాద్–2, హైద రాబాద్–3,పికెట్,మియాపూర్–1, బీహెచ్ఈఎల్, పరిగి, తాండూర్, వికారాబాద్ డిపోలకు సంబంధించి ఏవైనా సలహాలు,సూచనలు, ఫిర్యాదులు ఉన్నట్లయితే సాయంత్రం నాలుగు నుంచి 5 గంటల వరకు తెలి యజేయాలని ఆయన కోరారు. సిటీ బస్సుల సర్వీసులు కాకుండా జిల్లా, దూర ప్రాంత సర్వీసులకు సంబంధించిన వాటి గురించి మాత్రమే తెలపాలని కోరారు.సలహాలు,సూచనలు,ఫిర్యాదులు తెలియజేయాలనుకునే వారు 9959226241 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.